నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం 21
జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు





## శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానము
రంగనాయకులపేట, నెల్లూరు.





శ్రీ రంగనాథ స్వామి దేవస్థానము పాలక మండలి చైర్మన్ గా
**శ్రీ మంచికంటి శ్రీనివాసులు గారి**
ప్రమాణ స్వీకారం జరుపబడును.

ముఖ్య విశిష్ఠ అతిథులు :
మాన్యశ్రీ గౌ॥ **పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్** గారు
మాజీ మంత్రివర్యులు, నెల్లూరు నగర శాసన సభ్యులు

ముఖ్య అతిధులు :
శ్రీయుతులు గౌ॥ **సన్నపరెడ్డి పెంచెలరెడ్డి** గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వైసీపి నాయకులు.

తేది 21.01.2024
ఆదివారం
ఉదయం 10-30 గం.లకు

వేదిక :
శ్రీ రంగనాథస్వామి కళ్యాణ మండపము,
రంగనాయకులపేట, నెల్లూరు నందు

ఈ కార్యక్రమమునకు
అందరూ విచ్చేసి సభను జయప్రదం చేయమనవి.

## మంచికంటి సూపర్ మార్కెట్స్
నెల్లూరు, కడప జిల్లాలు.

# మేరుగ అభ్యర్థిత్వంతోప్రత్యర్థి పార్టీలో డోలాయమానం



### - జిల్లా అధ్యక్షుడుః నేదురుమల్లి

### - నమ్మకానికి నమ్మక ద్రోహానికి పరీక్ష

### - అందరి సహకారంతో..ః ఇన్‌చార్జ్ మేరుగ

**గూడూరు, మేజర్‌న్యూస్** నియోజకవర్గంలో మేరుగ మురళీధర్‌ను ఇన్‌చార్జ్‌గా ప్రకటించడంతో ప్రత్యర్థి పార్టీలో ప్రకంపనలు రేగాయని జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం గూడూరులో నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశం ఇన్‌చార్జ్ మేరుగ మురళీధర్ అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రలో ప్రకటించిన అన్ని స్థానాల్లో అసమ్మతి లేకుండా ముక్త కంఠంతో సంఘీభావం ప్రకటించిన అభ్యర్థి మేరుగ మురళీధర్ అన్నారు. ఇప్పటికే రెండు సార్లు ఎంఎల్ఏ అభ్యర్థిత్వం దక్కాల్సిన మురళీధర్‌కు ఎట్టకేలకు రావడం అందరిలో సంతోషం నింపిందన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో తనకంటే ఎక్కువ ఆధిక్యం గూడూరులో తీసుకురావాలని నియోజకవర్గ నాయకులను కోరారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు. పార్టీలో జరుగుతున్న మార్పులు అంతర్గత వ్యవహారమని తమని ప్రశ్నించే ముందు వాళ్లు తమ అభ్యర్థుల గురించి చూసుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిది అయితే ప్రజలకు శఠ గోపం పెట్టిన ఘనత చంద్రబాబుదన్నారు. తమ కుటుంభ సభ్యులకు పుపాధికి గ్యారంటీ తప్ప ప్రజలకు కాదని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో దివాల దేశాల సరసన చేరిపోయిందని ఆరోపించిన చంద్రబాబు అదే హామీలను రెట్టింపు చేస్తామని చెప్పడం ఆయన దివాల కోరు తనానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగ మురళీధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తనపై నాయకులు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని పేర్కొన్నారు. అధినేత జగన్మోహన్‌రెడ్డి తనపై ఉంచిన బాధ్యత ఏదైనా చిత్త శుద్దతో చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నమ్మకానికి –నమ్మక ద్రోహానికి పోటీగా అభివర్ణించారు. పార్టీకి వెన్నుపోటు పొడిచి అందరిని నట్టేట ముంచిన వాళ్లు మళ్లీ నేనంటూ వస్తున్నారని ప్రజలు గుర్తెరిగి తనకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కొడవలూరు ధనంజయరెడ్డి, భక్తవత్సలరెడ్డి, పొణక దేవసేనమ్మ, వినోద్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్లు, ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పారట్ఈ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ చింత నీనా!

### - గూడూరు లో విస్తృత ప్రచారం

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ లో మాజీ ఎంపీ చింతా మోహన్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ చింతా మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ దుగరాజపట్నం పోర్టు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పోర్టు నిర్మాణం చేపట్టక పోవడంతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు రాలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 130 స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ ప్రచారంలో ఎంపీ కుమార్తె డాక్టర్ నీనా, పార్టీ జిల్లా అధ్యక్షులు పంటా



శ్రీనివాసులు రెడ్డి,నాయకులు పూల చంద్రశేఖర్, వేమయ్య, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కేసులు నమోదు చేయాలి

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**సెల్ ఫోన్లు మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపే వాహనదారులపై తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్ లోని యస్.ఆర్.శంకరన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుటుంబంలో ఏ వ్యక్తి అయినా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని, వాహనాలను నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటిస్తూ తమ ప్రాణాలకు ప్రమాదం సంభవించకుండా చూసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా తాగి వాహనాలను నడపడం ప్రమాదకరమని, హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతీయ భద్రత అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేసి వారి, విధి నిర్వహణలో అలక్ష్యం వహించరాదన్నారు. భారతదేశంలో ప్రమాదాల బారినపడి మరణించే వారి సంఖ్య ప్రతి సంవత్సరం ఎక్కువగా నమోదు అవుతుండడంతో, ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం, నేషనల్ హైవే అధా రిటీ వారు రోడ్డు భద్రతా వారోత్సవాలను రోడ్డు మాసోత్సవాలుగా మార్చి, ప్రజలలో అవగాహన పెంపొందించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వరకు నెలరోజులపాటు ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు రహదారి భద్రత శాఖ ద్వారా చర్యలు చేపడతారన్నారు. జిల్లా ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చందర్ మాట్లాడుతూ, ఈ నెలరోజులపాటు లారీ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, వాహనాలను నడపడంలో అవగాహన పెంపొందిస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో ని విద్యార్థులకు వాహనాలను నడపడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించడంతోపాటు, వివిధ రకాలైన వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో వాహన ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తమ శాఖ ద్వారా కృషి చేస్తామని ఆయన తెలిపారు, తొలుత జాతీయ రహదారి మసోత్సవాల్లో భాగంగా వివిధ కరపత్రాలను, పోస్టర్లను, బ్యానర్లను జాయింట్ కలెక్టర్, అధికారులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి. ఏవిఆర్పిబి ప్రసాద్, డిఎస్పీఅబ్దుల్ సుభాన్, సిటీ ప్లానింగ్ అధికారి దేవి కుమారి , ఇన్చార్జ్ ఆర్టిఓ మురళి, ఆర్టీసి ఆర్ఎం శేషయ్య, డిఐఓసి సురేష్ బాబు ఎన్ హెచ్ఎఐ అధికారి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటి విజయీభవయాత్ర 23న-విజయవంతం చేయాలి

### -వైసిపి నేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో ఈనెల 23వతేదీన స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయీభవయాత్ర నిర్వహించనున్నారని, అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక వైసిపి నాయకులు కోరారు. శనివారం ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మేన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మేన్ ఇందూరు వెంకటరమణారెడ్డిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయీభవయాత్రలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి మండలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపాలనను అందరికీ గుర్తుచేయాలన్న లక్ష్యంగా నియోజకవర్గంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఈసందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని వారు పేర్కొన్నారు. విజయీభవయాత్ర ఈనెల23వతేదీన ఆత్మకూరు మున్సిపాలిటీలో చేపట్టనున్నామన్నారు. ఉదయం 10గంటలకు నరసాపురంలో, 12గంటలకు శాంతినగరంలో, మధ్యాహ్నం 3.30గంటలకు వెంకట్రావుపల్లిలో, ఆరుగంటలకు జాలయ్యనగరంలో, 7గంటలకు టి.ముస్తాపురంలో నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమాలకు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులంతా అధికంగా తరలిరావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

### అంగన్వాడీ కార్యకర్తలు రాస్తారోకో.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.**అంగన్ వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరు పట్టణంలో అంగన్ వాడీల నిరసన కార్యక్రమం చేపట్టారు. పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు.అక్కడ అంగన్వాడీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. తమ డిమాండ్ల పరిష్కరించాలని నినాదాలు చేశారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి లీలావతి,తదితరులు మాట్లాడుతూ.పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడిలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడిల సమస్యలను పరిష్కరిస్తుందని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మట్టం శ్రావణి,శ్రీదేవి .వెంకటేష్, శివకుమార్,ప్రభాకర్,రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి చేస్తున్న మోసాలు, అబద్ధాలు అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరు నగరంలోని 52వ డివిజన్ రంగనాయకులపేటలోని గురుతోట, ఇసుకడొంక, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డా॥ పి.అనీల్‌కుమార్ అధికారులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానిక డివిజన్‌లో కొంతవరకు అభివృద్ధి పనులు పెండింగ్ లో వున్నాయని, వాటిని పూర్తి చేసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. టిడిపి చేస్తున్న మోసాలు, అబద్ధాలు అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు కలిసిరావడం తప్ప సింగిల్‌గా రాలేని వారంతా జగనన్నను విమర్శించడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్‌అహ్మద్, కార్పొరేటర్ షేక్ అస్మ, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా రుద్రాభిషేకంలో పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి పీఠాన్ని మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధిరోహించాలన్న సంకల్పంతో కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అధ్వర్యంలో రాజుపాళెంలో నిర్వహించిన నారికేళ సహిత పాదరస లింగేశ్వర మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహాయకుల సమీక్ష సమావేశం..

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి పి సత్యవాణి..



**పొదలకూరు మేజర్ న్యూస్..**పట్టణంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సోమవారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల వ్యవసాయ సహాయకుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి పి సత్యవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో జనవరి 31 లోపు ఈ-క్రాప్ నమోదు, ఎరువుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఎరువులు అవసరమైన చోట ఇండెంట్ పెట్టాలన్నారు. అలాగే ఈకేవైసీ, పొలంబడి, మ్యాగజైన్స్ పంపిణీ, ఇతర వ్యవసాయ పథకాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ నర్సోజీరావు, శేషగిరి, పొదలకూరు ఏడీఎ కె శివనాయక్, ఐదు మండలాల ఏఓ లు, వీఏఏ లు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఆర్టిఓ.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** జిల్లా రవాణా శాఖ అధికారి సీతా రామిరెడ్డికి ఉప రవాణా అధికారిగా పదోన్నతి పొంది విజయవాడ ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ నేపథ్యంలో వారు నేటి శనివారం జిల్లా రవాణా అధికారి తిరుపతి బాధ్యతలను గూడూరు ఆర్టిఓ ఆదినారాయణ రెడ్డి కి అప్పగించి విధుల నుండి విడుదలఅయ్యారు. ఆది నారాయణ రెడ్డి గూడూరు ఆర్టిఓ బాధ్యతలతో పాటు జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలో కొనసాగనున్నారు.

# రేపు అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మల్లాంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం.

### కామాక్షి సమేత మార్కండేయ స్వామి,శ్రీరామ సాయి ఆలయాలలో విశేష పూజలు,అభిషేకాలు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** అయోధ్యలో నూతనంగా నిర్మించిన భవ్యరామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలం,ఆధ్యాత్మిక కేంద్రమైన మల్లాంలో ఈనెల 22న సోమవారం సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీరామ భక్త బృందం సభ్యులు తెలిపారు.శ్రీ కామాక్షి సమేత మార్కండేయ స్వామి,శ్రీ రామ సాయి ఆలయాలలో విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సనాతన,హిందూ ధర్మ, సంప్రదాయ కార్యక్రమాలతో కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఉదయం 7గంటలకు విఘ్నేశ్వర పూజతో ప్రారంభమయ్యే కార్యక్రమాల్లో శ్రీ సీతారాములకు అభిషేకం,9 గంటలకు శాంతి కళ్యాణ మహోత్సవం,అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన సమయంలో కళ్యాణ మాంగళ్య ధారణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి,పాల్గొన్న భక్తులకు మధ్యాహ్నం ఉభయకర్త పాపారెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు.శ్రీ సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తుల తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామి కృపాకటాక్షాలు పొందాలన్నారు.

# ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేస్తా..

### నెల్లూరు నగరం మేజర్ స్రవంతి జయ వర్ధన్..



**సంగం. మేజర్ న్యూస్.** నెల్లూరు ప్రజలకు రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నెల్లూరు నగరపాలక సంస్థలో తాగునీటి సమస్య లేకుండా ముందుకు చర్యలు తీసుకుంటున్నామని నెల్లూరు నగరం మేయర్ స్రవంతి జయ వర్ధన్.పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగం బ్యారేజి వద్ద మున్సిపల్ కార్పొరేషన్ కి సంబందించిన వాటర్ పంపింగ్ హౌస్ ను నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ ,కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసులు యాదవ్, విజయ లక్ష్మీ శనివారం సందర్శించారు.పంపింగ్ హౌస్ లో వాటర్ మేనేజ్మెంట్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.లాగ్ బుక్ మెయింటినెన్స్ ,మోటార్ల పని తీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పంపింగ్ హౌస్ లో తలెత్తిన చిన్న చిన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని నెల్లూరు నగరపాలక సంస్థలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రతలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వేసవి లో నెల్లూరు ప్రజలకు తాగునీటి సమస్య రానివ్వమని..ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.నెల్లూరు ఎంపీ,రూరల్ ఇంచార్జ్ ఆధాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు,పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పరిపాలన చేస్తున్నాం.



**ముత్తుకూరు జనవరి 20( మేజర్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పారదర్శకంగా పరిపాలన చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం వల్లూరు గ్రామపంచాయతీ రామాపురం గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారెడ్డి చెంగారెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి ఘన స్వాగతం లభించింది. స్థానిక సర్పంచ్ పల్లికొండ పెంచల ప్రతాప్ ముదిరాజ్ అధ్యక్షత వహించినారు. మండల పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, ఎంపిటిసి సభ్యులు నాగరత్నమ్మ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అక్కడ నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమి చేయలేకపోయిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అబద్ధపు హామీలతో అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఇది న్యాయమా అంటూ రాష్ట్ర మంత్రి ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి జరుగుతుందని వేల కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నామని రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేయలేక అనేక రకాల పార్టీలను కలుపుకుంటుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

### ప్రకటన

పేరూరు కొండలరావు, గుంటుపల్లి నాగేశ్వరరావు, మజ్జిగ హరిబాబు, పేరూరు రాజ్యలక్ష్మి అను మేము ప్రారంభించిన విజయ్ డెవలపర్స్ Firm Regn. No. 182 of 2023ను 2.9.2023తేదీన రద్దు పరచడమైనది. కావున యావన్మందికి తెలియపరచడమైనది.

ఇట్లు : భాగస్తులు
పేరూరు కొండలరావు,
గుంటుపల్లి నాగేశ్వరరావు,
మజ్జిగ హరిబాబు, పేరూరు రాజ్యలక్ష్మి

## నబ్బీనగరం చెరువువద్ద ఆక్రమణల తొలగింపు

### -సమగ్ర విచారణ జరపాలన్న గ్రామస్థులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం నబ్బీనగరం చెరువుపోరంబోకు పొలంలో ఒక వాలెంటీర్ కుటుంబం భూకబ్జాకు పాల్పడి భవననిర్మాణం చేపట్టగా గ్రామస్థుల ఫిర్యాదు మేరకు అధికారులు శనివారం చర్యలు చేపట్టారు. తహశిల్దారు జగదీష్‌బాబు, సర్వేయర్ గౌస్, పంచాయతీ కార్యదర్శి అంకయ్యలు ఈ ఆక్రమణను పరిశీలించి కట్టడాన్ని కూలగొట్టించారు. కాగా ఈ చెరువు పోరంబోకు విస్తీర్ణం 18ఎకరాలుగా ఉందని, సగానికిపైగా ఆక్రమణలకు గురయ్యాయని, కొందరు జామాయిల్ సాగుచేసి ఉన్నారని, అన్ని అంశాలపై సమగ్ర విచారణ జరపాలని, సర్వేచేసి నిర్ధారించాలని, ఆక్రమణదారులందరిపై క్రిమినల్ కేసులు పెట్టి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు. కాగా ఈ ఆక్రమణలవిషయమై విఆర్వో, పంచాయతీ కార్యదర్శిలు నిర్లక్ష్యంగా, పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న సందేహాలున్నాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామకొలను ఏర్పాటుకు సర్వేనెంబరు 17లో 18ఎకరాల చెరువును పూర్తిస్థాయిలో సర్వేచేయించి గ్రామకొలను ప్రాజెక్టు పూర్తిచేయాలని ఆదేశించారన్నారు. చెరువు వేలంగురించి పంచాయతీకి నిధులు జమచేయడంలో కూడా సిబ్బంది నిర్లక్ష్యం కన్పిస్తుందని వారభిప్రాయపడ్డారు. ప్రభుత్వ విధులు నిర్వహించే వాలెంటీర్, ఆ కుటుంబసభ్యులే ఈ విధంగా ఆక్రమణలకు పాల్పడడం గమనార్హమని, వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కూడా పలువురు గ్రామస్థులు కోరుతున్నారు. మరి అధికారులు ఎలా స్పందిస్తారో, సమగ్ర విచారణ జరిపి ఆక్రమణలన్నింటిపై చర్యలు తీసుకుంటారోలేదో చూడాల్సి ఉంది.

## పేదల ఆరోగ్యానికి

### జగనన్న పెద్దపీట -ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం తమ నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సంబంధిత కుటుంబాలవారికి పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఏఎస్‌పేట మండలం కావలియడవల్లికి చెందిన బండా వెంకటేశ్వర్లుకు 33వేలరూపాయలు, మర్రిపాడు మండలం చిన్నమాచనూరుకు చెందిన బొరెడ్డి లక్ష్మమ్మకు 75వేలరూపాయలు, చేజర్ల మండలం నాగులవెల్లటూరుకు చెందిన కొరకూటి నారాయణకు 1.3 లక్షల రూపాయలు సిఎం సహాయనిధులు మంజూరుకాగా ఆ చెక్కులను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈనిధులు మంజూరుచేయించిన ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, ప్రతి ఇంటికి ఉచిత వైద్యం అందిస్తున్నారని, అయితే ఇతర రాష్ట్రాల్లో వైద్యంచేయించుకున్నవారికి, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రానివారికి అనారోగ్యానికి గురైన వారు ఇబ్బందిపడకుండా ముఖ్యమంత్రి సిహాయనిధులనుండి మంజూరు చేస్తున్నారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతమవుతున్న అంగన్‌వాడీల ఉద్యమం





## ర్యాలీ, మానవహారం, రాస్తారోకో

### -ప్రభుత్వబెదిరింపులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు విడనాడాలని, న్యాయమైన కోర్కెలను ఆమోదించి సమ్మె విరమింపజేయాలని యూనియన్ నాయకులు, సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఓవైపు ప్రభుత్వం అంగన్‌వాడీలను భయాందోళనకు గురిచేస్తూ బెదిరిస్తున్నారు. అయినా తాము వెరవబోమని, కోర్కెలు ఆమోదించేంతవరకు సమ్మె విరమించబోమంటూ అంగన్‌వాడీలు తమ ఉద్యమాన్ని రోజుకొక నిరసన కార్యక్రమం నిర్వహిస్తూ ఉధృతం చేస్తున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారానికి 40వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం అంగన్‌వాడీకార్యకర్తలు, వారికిమద్దతిస్తున్న వివిద సంఘాల నాయకులు స్థానిక ఆర్టీసీ డిపోవద్ద నుండి ఎల్ఆర్‌పల్లిమీదుగా సోమశిల రోడ్డుసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారం, రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమను తొలగిస్తామంటూ బెదిరిస్తున్న ప్రభుత్వం న్యాయమైన తమ కోర్కెలను ఆమోదించి సమ్మె విరమింపజేయాలని, కక్షసాధింపు విడనాడాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్సఅండ్‌హెల్సర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు, సిపిఎం నాయకులు జి.శివప్రసాద్,ఆత్మకూరు నాగయ్య, కె.డేవిడ్‌రాజు, జి.లక్ష్మిపతి, ఎం.నాగేంద్ర, రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యలు పరిష్కరించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఎస్మాచట్టం ప్రయోగించడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం, ఉద్యోగాలను ఊడబెరుకుతామని హెచ్చరికలు చేయడం తదితర విదాలుగా ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని తదితర డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం,సిఐటియు,ప్రజానాట్యమండలి నాయకులు షేక్ సంధాని, గద్దర్‌బాబు, ఆళ్ళ హజరత్తయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌సేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన వేగవంతంగా నిర్వహించాలి -ఎంపిడివో ఐజాక్‌ప్రీణ్





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్కంగా భావిస్తున్న కులగణన సర్వేను ఖచ్చితంగా, వేగవంతంగా నిర్వహించాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. ఆయన శనివారం మండలంలోని బట్టేపాడులో కులగణన సర్వేను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సచివాలయాల పరిధిలో అందరు సిబ్బంది, వాలెంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, త్వరితగతిన సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు. కులగణన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. వాలెంటీర్‌యాప్‌లో అన్నిఅంశాలు సులభతరంగా పూర్తిచేయగలిగేలా ఉన్నాయని, నిర్ణీతగడువులోగా పూర్తిచేయాలని ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. సర్వే శుక్రవారం ప్రారంభంకాగా మండలంలో 11332కుటుంబాలున్నాయని, శనివారానికి 1664కుటుంబాల సర్వే పూర్తయిందని ఐజాక్‌ప్రవీణ్ వివరించారు.

మిగతా అన్ని కుటుంబాల సర్వే ఈనెల 28వతేదీకి పూర్తిచేయాలని ఆయన సర్వే నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరశింహులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేద్దాం-ఓట్టూరు కిషోర్ యాదవ్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేటలో ఈ నెల 21న ఆదివారం సూళ్ళురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యం లో నిర్వహించే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయ వంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి మరియు నాయుడు పేట రూరల్ జె.సి.ఎస్. కన్వీనర్ ఓట్టూరు కిషోర్ యాదవ్ శనివారం పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా సమాజంలో సామాజిక సాధికారతను సాధిస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా బస్సు యాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు కార్య కర్తలు,ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ జడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచులు సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు,అభిమానులు,సాను భూతి పరులు తరలి రావాలని కోరారు. బస్సుయాత్రను పార్టీ శ్రేణులంతా ప్రతిష్టాత్మకంగా తీసు కుని విజయవంతం చేయాలని కిషోర్ యాదవ్ కోరారు.

## బస్సు యాత్రను విజయవంతం చేద్దాం



**పెళ్ళకూరు మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చిల్లకూరులో ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన వైసీపీ నాయకుల కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడుపేట లో జరగనున్న సామజిక సాధికార బస్సు యాత్రకు రాజ్యసభ సభ్యులు పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వేణుంబాక విజయసాయి రెడ్డి, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదురమల్లి రాంకుమార్ రెడ్డి ముఖ్యఅతిధులుగా పాల్గొంటరాని తెలిపారు. ఈ బస్సు యాత్రకు మండలంలోని అన్ని పంచాయతీ ప్రజలు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, జేసీస్ కన్వినర్ కరుణం రఘు నాయుడు,నాయకులు పివిరమణా రెడ్డి, లింగం నాయుడు,కట్టా బాలసుబ్రమణ్యం, గుండాల సురేష్ రెడ్డి, అట్ల కృష్ణయ్య,సాగి జితేంద్ర, కన్నలి బాలాజీ, మట్టపాటి చెంగయ్య, అట్ల గోపాల్, ఎల్లు మోహన్ పాల్గొన్నారు.

# అంగన్వాడీల రాస్తారోకో. భారీగా ఆగిపోయిన వాహనాలు .



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోరాష్ట్ర ప్రభుత్వం అంగనవాడిల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 40 రోజుకు చేరింది శనివారం కావలి పట్టణంలో అంగనవాడీలు, హెల్పర్లు ఆర్డిఓ ఆఫీసు దగ్గర నుండి ప్రదర్శనగా బయలుదేరి ఉదయగిరి బ్రిడ్జి వద్ద కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. దీనివలన పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. భారీగా వాహనాలు ఆగినవి ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారి డిమాండ్లు పరిష్కారం కొరకు చేపట్టిన నిరవధిక సమ్మె 40 రోజులకు చేరిందని అయినా ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించడంలో విఫలమవుతుందని పరిష్కరించకపోగా వారి మీద యస్మ చట్టంద్వారా ఉద్యోగాలు తీసేస్తామని నోటీసులు ఇవ్వడం ఉద్యోగాల్లో చేరాలని అధికార పార్టీ నాయకులు, అధికారుల బెదిరింపులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని, ప్రభుత్వం మరీ దారుణంగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి వారికి ఇచ్చిన హామీని అమలు చేయమని అడుగుతున్నారని ముఖ్యమంత్రి చెప్పిన మాట కూడా అమలు చేయకుండా సుమారు ఐదు సంవత్సరాలుగా వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించినందున వారు సమ్మెకు దిగారని ఈ బాధ్యత ప్రభుత్వానిదిఅని అన్నారు. ముఖ్యమంత్రి అక్కాచెల్లెళ్ల పాలనాన్ని చెబుతూ, నలభై రోజులుగా రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే మరి కనపడలేదా అని ప్రశ్నించారు రాజన్న పాలనని నవరత్నాల పాలనని ప్రజలకు చెబుతూ, ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కి మొండిగా పరిపాలిస్తున్నారని ఇది సరి అయిన విధానం కాదని ప్రజలు ఉద్యోగులు కార్మికుల సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాలని ప్రస్తుత పరిపాలన ఇందుకు భిన్నంగా కనపడుతున్నదని శాంతియుతంగా పోరాటం చేస్తున్న అంగనవాడిలను రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదేనా అక్క చెల్లెళ్ల పాలన అని దుయ్యబట్టారు అంతేకాకుండా జీతాలు పెంచమని పోరాడుతుంటే గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు ఏవి కూడా ఇంత మొండిగా వ్యవహరించలేదని ఇలా మొండిగా వ్యవహరించిన ప్రభుత్వాలు ఏవి కూడా అధికారంలో లేవని తెలిపారు. ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లన్నిటిని వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని వారి పోరాటానికి సిపిఎం పార్టీ పూర్తి మద్దతునిస్తుందని వారికి న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# ఉత్తమ పోలీసు అధికారులకు ప్రతిభాపత్రాలు.









**నాయుడుపేట (మేజర్ న్యూస్):**ప్రతిభ కనపరచిన నాయుడుపేట పోలీసులను ప్రోత్సహిస్తూ ప్రతిభపత్రాలను అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి లు అందించారు. ఇటీవల తిరుపతి జిల్లా నాయుడుపేట లో ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువయ్యాయి. నాయుడుపేట రెడ్డి, చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందిస్తూ పోలీసు అధికారుల ప్రతిభ పాటవాలను కొని ఆడారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవతం చేయాలి.



### ఓజిలి మండల కన్వీనర్

### పాదర్తి హరినాద్ రెడ్డి.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేటలో ఈ నెల 21న ఆదివారం సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డిశనివారం పిలుపు నిచ్చారు. మండలంలోని ప్రజలుకార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,ఎంపీపీ జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచులు,జె.సి.యస్ కన్వీనర్, కన్వీనర్లు,గృహసారధులు,అభిమానులు సానుభూతిపరులు తరలి రావాలని కోరారు. బస్సుయాత్రను పార్టీ శ్రేణులంతా ప్రతిష్టా త్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలి - ఎమ్మెల్సీ రమణా రెడ్డి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హతలేని దొంగ ఓటర్లను నమోదు చేశారని, ఈ నకిలీ ఓట్ల నమోదు పై కూడా ఎన్నికల కమిషన్ విచారణ చేపట్టాలని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్. సి రమణా రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇటీవల ఎన్నికల కమిషన్ కఠిన చర్యలకు దిగటం శుభపరిణామమని అదే తరహా లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో నకిలీ ఓటర్ల నమోదు జాబితాను పునః పరిశీలించాలని కోరారు. ఎన్నికలలో అధికారపక్షం అధికార దుర్వినియోగానికి పాల్పడి రెండవ తరగతి, మూడవ తరగతి చదివిన ప్రైవేట్ స్కూల్ సిబ్బంది మరియు అటెండర్ లను సైతం సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా పరిగణించి వారిని నకిలీ ఓట్లర్లను జాబితా లో చేర్చటం కోసం అడ్డదార్లు తొక్కారని, అంతే కాక అధికారుల అధికారిక ముద్రలను సైతం నకిలీవి సృష్టించి వారి సంతకాలను ఫోర్జరీ చేసి దొంగ ఓట్లను చేర్చారని ఆరోపించారు.కనీస అర్హతలేని ఉపాధ్యాయులను దొంగ ఓటర్లుగా నమోదు చేయడానికి సహకరించని విద్యాశాఖాధికారిని సరెండర్ చేసి వారికి అనుకూలమైన విద్యాశాఖ అధికారులను నియమించుకొని ఎలక్షన్ కమిషన్ నిబంధనలను పాటించకుండా ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేట్ స్కూల్స్ సిబ్బందిని ఓటర్లుగా చేర్చారన్నారు. గతంలో ఉపాధ్యాయ సంఘాలు, తాను అనేక అభ్యంతరాలు చేసినా పట్టించుకోలేదన్నారు.ఉపాధ్యాయ సంఘాలు ఎలక్షన్ కమిషన్ కు అనేకసార్లు ఫిర్యాదు చేయడం జరిగినది. మేధావుల, పెద్దల సభలో కూడా అర్హత లేని వారిని ఓటర్లుగా నమోదు చేసి దొంగ ఓట్లతో అప్రజాస్వామికంగా గెలవడం జరిగినది.తూర్పు రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికారపక్షము చేసిన అక్రమాలపై సమగ్ర విచారణ చేసి అందుకు సహకరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అప్పటి ఎన్నికలను రద్దుచేసి మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాలని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్ సి రమణారెడ్డి ఎన్నికల కమిషన్ కు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

## 3పంచాయితీలలో వికసిత భారత్ సంకల్పయాత్ర





**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలంలోని ఉప్పలమర్తి, రంగనాథపురం,చిట్టమూరు పంచాయితీలలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు పల్లం వెంకటయ్య,చిట్టమూరు,రంగనాథపురం సర్పంచ్ లు మీదూరు కోటయ్య,ప్రవీణ్ కుమార్,చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులు మేరిగల మధు సూదన్ యాదవ్,ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వం పసుపులేటి



టిడిపి అధిష్టానం కు డాక్టర్ ప్రభాకర్ నాయుడు అభ్యర్థన.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు శనివారం తన ఛాంబర్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు .కావలి తెలుగుదేశం అభ్యర్థి బీసీ అయిన పసుపులేటి కుటుంబానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ నాయుడు కావలి పట్టణంలో పసుపులేటి దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాబట్టి కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పసుపులేటి దంపతులకు ఇవ్వాలని డాక్టర్ ప్రభాకర్ నాయుడు కోరారు. అనంతరం డాక్టర్ ప్రభాకర్ నాయుడుమాట్లాడుతూ, గతంలో నేను కావలిప్రభుత్వ వైద్యాధికారిగా పనిచేస్తున్నప్పుడు 1987లో ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ అయిన ఎన్ టి రామారావు నన్ను దగ్గర పిలిచి బీసీ కులస్తులైన నీవు పోటీ చేయాలనిదృఢ సంకల్పంతో నాకు ఆ రోజు మహానుభావుడు కావలి మున్సిపల్ చైర్మన్ పదవిని ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించారు. తెలుగుదేశం ప్రభుత్వ%శీ% బీసీల కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని వారి మీద అపరిమితమైన ప్రేమ ఉందని, అలాగే 1987 లోంచి 1992 వరకు నా చైర్మన్ పదవీకాలంలో కావలి పట్టడానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశానని ఆయన వివరించారు. కావలి పట్టణంలో ముస్లింలకు వివాహాలు కానీ ఏ ఇతర కార్యక్రమాలు జరుపుకోవడానికి కళ్యాణ్ మండపం లేదు అయితే మున్సిపల్ పార్కును సగభాగాన్ని షాదీ మంజలు కు కేటాయించి నిర్మించడం జరిగిందని అంతేకాకుండా నేను చైర్మన్ ఉన్న కాలంలో ఆరోజు మున్సిపల్ ప్లాట్స్ కూడా ఆరోజు చైర్మన్ హయాంలోనే జరిగిందని ఇప్పుడు ఆ ప్లాట్స్ ఒక పెద్ద అఫీషియల్ కాలనీగా తయారైందని తెలిపారు. అంతేకాకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కావలి పట్టణంలో చేయడం జరిగిందని డాక్టర్ తెలిపారు. అలాగే కావలి పట్టణం కనకపట్నం కావాలన్నా అభివృద్ధి చెందాలన్న ప్రజలు సంతోషంగా ఉండాలన్న పసుపులేటి సుధాకర్ దంపతులకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని తెలిపారు. పసుపులేటి కుటుంబం ఆర్థికంగా ఉన్నారని తనైతే సమర్ధుడని అన్ని రకాలను అభివృద్ధి చేయగల సత్తా పసుపులేటి సుధాకర్ ఉందని, అంతే కాకుండా ఆయనఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కాబట్టి కావలి నియోజకవర్గం బీసీ సామాజిక వర్గం మొత్తం కూడా ఆయన వెంటే ఉంటారని, గెలిచేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ,కాబట్టి తెలుగుదేశం పార్టీ తరఫున పసుపులేటి దంపతులకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# ముస్లిం నాయకుడు వాహబ్ కు నివాళులర్పించిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో చింతం వారి వీధిలో నివసిస్తున్న మాజీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ సర్దార్ కిర్మని తండ్రి ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగి అబ్దుల్ వాహబ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్యకృష్ణారెడ్డి శనివారం అబ్దుల్ వాహబ్ వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రామదూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వస్త్ర దానం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం కొత్తపల్లి ,రాజువారి చింతలపాలెం ఎస్సీ ఎస్టీ కాలనీలో శనివారం శ్రీ రామదూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలైన మహిళలకు, పురుషులకు వస్త్రధానాన్ని చేశారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, శ్రీ రామదూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమంలో నిర్వహించామని రాబోయే రోజుల్లో ట్రస్టు ద్వారా మెడికల్ క్యాంపులు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో శ్రీ రామదూత చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలిరండి.

## నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేటలో ఈ నెల 21న (ఆదివారం) సూళ్ళూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యం లో నిర్వహించే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయ వంతం చేయాలని నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక శనివారం పిలుపు నిచ్చా రు.నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,అభిమానులు,సానుభూతిపరులు తరలి రావాలని కోరారు. బస్సుయాత్రను పార్టీ శ్రేణులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కటకం దీపిక కోరారు.

## రెడ్ క్రాస్ లో మెడికల్ క్యాంపు నిర్వహణ.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో ఇండియన్ రెడ్ క్రాస్ నందు ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ అమరేష్ రెడ్డి తలసేమియా చిన్నారులకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అమరేష్ రెడ్డి మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు షుగర్, థైరాయిడ్, గ్రోత్ (హైటు %ఉ% వెయిట్), లైంగిక పరిపక్వత మొదలనగు పరీక్షలు ఈ రోజు రెడ్ క్రాస్ లో షుమారు 50 మంది పిల్లలకు చేయడం జరిగిందని తెలిపారు . ఈ పరీక్షల ద్వారా తలసేమియా చిన్నారుల శరీరంలో వచ్చే మార్పులకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని తెలియచేసారు. ఇలాంటి కార్యక్రమాలను రెడ్ క్రాస్ ఛైర్మన్ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి , అడ్వైసర్ డాక్టర్ హరిత, కన్వీనర్ డాక్టర్ సీత, కో-కన్వీనర్ షేక్ పర్వీన్ వారు చేస్తున్న సేవలను గురించి కొనియాడారు. అనంతరం డాక్టర్ సీత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు పై పరీక్షలు చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ అమరేష్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసి ఈ మెడికల్ క్యాంప్ ప్రతి మూడు నెలల ఒకసారి రెండవ శనివారం జరుగుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ సెంటర్ కన్వీనర్ సి. హెచ్ అజయ్ బాబు, మొర్గు కన్వీనర్ ఏ. సాయి రామ్, సెక్రెటరీ మస్తానయ్య రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**వింజమూరు మేజర్ న్యూస్** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వింజమూరులోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో బి అఖిల ప్రథమ బహుమతి వింజమూరు 25116 రూపాయలు ఎం మహిత 15 వేల 116 ద్వితీయ బహుమతి స్రవంతి వీరారెడ్డిపాలెం తృతీయ బహుమతి పదివేల 116సాధించి ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ చేతుల మీదుగా నగదును అందుకున్నారు ఈ పోటీలకు నియోజకవర్గ స్థాయిలో సుమారు 1100 మంది పాల్గొనగా అందరికీ బహుమతులను అందజేశారు వారిలో పదిమందికి 3116 రూపాయల వంతున అందించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అతి కొద్ది కాలమైనా ఎంతో సంక్షేమ పథకాల అమలుపరుస్తూ ప్రజల హృదయాలలో నిలిచే విధంగా పనిచేస్తున్నామని తెలిపారు యువతకు ఉపాధి కల్పించేందుకు కుట్టుమిషన్లు డ్రైవర్ శిక్షణ బ్యూటీషియన్ తదితర అంశాలలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు అలాగే అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారి చేదోడుగా నిలుస్తున్నామని తెలిపారు అదేవిధంగా నిరుపేదలైన వారికి వివాహ ఖర్చులకు పెళ్ళికానుక పేరుతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న పేదలకు సంజీవని ఆరోగ్య రథం ద్వారా ప్రతి గ్రామంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు అదే విధంగా కంటిచూపు సక్రమంగా ఉండాలని ఉద్దేశంతో కళ్ళజోడులను చెవి ముక్కు గొంతుకు సంబంధించిన వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సరైన అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఇతర గ్రామాల నుండి వచ్చే కార్మికులు డ్రైవర్ సోదరులు ఇలాంటి వారికి మధ్యాహ్న సమయంలో ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే మెరుగైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్మన్ తల్లిదండ్రులు వెంకట సుబ్బానాయుడు ప్రమీల దంపతులు ట్రస్టు కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ కాకర్ల వెంకటేష్ కొండప నాయుడు మన్యం మధుసూదన్ రెడ్డి చీమల తాతయ్య గ్రామస్తులు తదితరులున్నారు

# అభివృద్ధి అంటేనే తెలుగుదేశం పార్టీ

**వింజమూరు మేజర్ న్యూస్** అభివృద్ధికి మారుపేరుగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తెలిపారు శనివారం వింజమూరులో మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో లెక్కల వారి పాలెం సిద్ధార్థ నగర్ వడ్డిపాలెం అశోక్ నగర్ గ్రామాలలో జరిగిన రెండవ రోజు ప్రజా దీవెన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మండల నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కి సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకాలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదని ఆయన అన్నారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధిలో ఎంతో వెనుకబడిందన్నారు నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరొకటి కనిపించదన్నారు ఉదయగిరి నియోజకవర్గం లో 3600 కోట్లతో కంటికి కనిపించే అభివృద్ధి పనులను చేపట్టామని ఆయన అన్నారు జనసేన నాయకులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి విచ్చేసి పార్టీ విజయానికి కృషి చేస్తున్నారని తెలిపారు గ్రామీణ రహదారులు గుంత మయమైన పట్టించుకున్న వారే లేకుండా పోయారన్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం ప్రభుత్వానికి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు అన్యాయంగా అమాయకులపై అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు ప్రజా దీవెన కార్యక్రమానికి ప్రజలు మంగళహారతులు ఇచ్చి బ్రహ్మరథం పడుతున్నారన్నారు ఎన్నికలు ఎప్పుడు వస్తాయో అంటూ ఎదురు చూస్తున్నారని తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటేసి ఈ అరాచక పరిపాలనను వదిలించుకుందామని ఆశతో ఉన్నారన్నారు మా ప్రభుత్వ ఆయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రభుత్వం రాగానే చేపడుతామని ఆయన తెలిపారు ఈ గ్రామానికి మొట్టమొదటిసారిగా రోడ్డు మార్గాన్ని కల్పించింది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు కావున రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని





అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కోడూరి నాగిరెడ్డి గూడా నర్సారెడ్డి చల్ల వెంకటేశ్వర్లు చల్ల శ్రీనివాసులు మంచాల శ్రీనివాసులు గురజాల వాసు కొండపల్లి వెంకటేశ్వర్లు షేక్ ఖాజావలి యారం కృష్ణయ్య నూతల పాటిజయలక్ష్మి ఓంకారం వేణుగోపాల్ చావా మహేంద్ర చెన్నుపాటి ప్రసాద్ పాముల పాటి మాల్యాద్రి షేక్ బాదుల్లా షేక్ అబ్దుల్ నబి గూడూరు రామచంద్రారెడ్డి పి మాల్యాద్రి తిరుపతి ఆచారి బొగ్గవరపు వేణు జనసేన నాయకులు బండారు సత్యనారాయణ ఇమ్రాన్ భాష కమతం శ్రీను సుభాని ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# సతీష్ రెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగుదాం

## హెల్పింగ్ హార్ట్స్ కు సహకరిస్తా

## కంచి. పరమేశ్వర్ రెడ్డి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ఉన్నత స్థాయిలో ఉన్నా సేవా దృక్పథాన్ని అలవర్చుకొని, నా వంతు సహకారం అంటూ తోడ్పాటును అందిస్తున్న డి ఆర్ డి ఓ మాజీ చైర్మన్,రక్షణ శాఖ సలహాదారు గుండ్ర సతీష్ రెడ్డి స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయం అని సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కంచి. పరమేశ్వర్ రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలం సోమశిల లోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో సంక్రాంతి సందర్భంగా డాక్టర్ జి ఎస్ ఆర్ క్రికెట్ టోర్నీ వారం రోజులుగా సాగుతోంది. ఆఖరి రోజు శనివారం బహుమతుల ప్రధానం కు ముఖ్య అతిథులుగా ట్రస్ట్ వ్యవస్థాపకులు పరమేశ్వర్ రెడ్డి,సోమశిల ఎస్సై బోజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. టోర్నీ విన్నర్ అనంతసాగరం కు చెందిన ముజీబ్ లెవెల్స్ కు 20వేల రూపాయల ప్రథమ బహుమతిని, రనర్స్ గా నిలిచిన సోమశిల కు చెందిన ప్రాజెక్టు కాలనీ జట్టుకు 15వేల రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. అలాగే వాలీబాల్ విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గుండ్రా సతీష్ రెడ్డి దేశ రాజధాని లో ఉన్నప్పటికీ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలిచారన్నారు. హెల్పింగ్ హార్ట్స్ చేస్తున్న సేవలను కూడా మరువలేనివని వారికి తన చారిటబుల్ ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలలో తోడ్పాటును అందిస్తానని ఆయన అన్నారు. హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు మాట్లాడుతూ సతీష్ రెడ్డి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని వల్లూరి శ్రీనివాసులు నాయుడు,రొండ్ల






వెంకటరమణారెడ్డి,రోండ్ల శ్రీనివాసులు రెడ్డి అన్నారు. తమతో పాటు తమ సభ్యులు నిస్వార్థ స్ఫూర్తితో పనిచేస్తున్నారని వారిలో ప్రముఖంగా కత్తి పెంచలయ్య తోడ్పాటు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, చేజర్ల టిడిపి నాయకులు కేశవ చౌదరి, టిడిపి యువత నాయకులు శ్రీకాంత్ రెడ్డి,ఆర్గనైజర్లు జంజం నారాయణ,యు నాగరాజు, గుండు బోయిన కొండా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 21 న రంగనాథ స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని రంగనాయక పేటలో వెలసి ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ పాల్గొంటారన్నారు. 22 నుంచి 28వ తేదీ వరకు ధర్మ ప్రచార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# కలిగిరి వాసికి " డాక్టరేట్"





**- స్థిరాస్తి రంగంలో"అద్భుత విజయాలు**

**- సోము అనిల్ కుమార్ రెడ్డి ప్రతిభకు గుర్తింపు**

**- సర్వత్ర అభినందనలు వెల్లువ**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** చిన్నతనము నుండే ఆయనవి ఉన్నతమైన ఆశయాలు.. కృషి ఉంటే ఎలాంటి విజయాలైన సాధించవచ్చు.. అన్న స్ఫూర్తి తో ముందుకు సాగారు.. ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన స్థిరాస్తి రంగంలోకి అడుగు పెట్టారు. పట్టుదల, క్రమశిక్షణతో వృత్తే దైవంగా.. భావించి శ్రమించారు.. మొదట్లో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో.. ఆయన ప్రయాణం సాగింది.. ఒక్కో మెట్టు ఎదుగుతూ... ఎదిగిన కొద్ది ఒదుగుతూ... తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించుకున్నారు.. నలుగురు ఆయన్ను మెచ్చుకునే విధంగా.. తన ఎదుగుదలను తీర్చిదిద్దుకున్నారు. ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. తనకు గుర్తింపునిచ్చిన రియల్ ఎస్టేట్ రంగాన్ని.. మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తున్నారు.

**– కలిగిరి వాసికి "డాక్టరేట్"**

నెల్లూరు జిల్లాలోని కలిగిరి వాసి అయిన సోము అనిల్ కుమార్ రెడ్డికి డాక్టరేట్ లభించింది. ఆయన సేవలను గుర్తించి "యునైటెడ్ తియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ" సంస్థ ఈ అద్భుత పురస్కారాన్ని అందజేసింది. శనివారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సోము అనిల్ కుమార్ రెడ్డి ప్రతిభ నైపుణ్యాన్ని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టరేట్ దక్కటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ స్ఫూర్తి తన భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

**– సర్వత్ర అభినందనలు వెల్లువ**

సోము అనిల్ కుమార్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సినీ, రాజకీయ ప్రముఖులతోపాటు పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆయనను అభినందించారు. ఇలాంటి సత్కారాలు మరిన్ని అనిల్ కుమార్ రెడ్డికి దక్కాలని ఆకాంక్షించారు.

## నెల్లూరు జిల్లాకు తీరని ద్రోహం..తమిళనాడుకు తరలిపోతున్న కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్

**ఈ నెలాఖరుకే కంటైనర్ టెర్మినల్**

**మూతవేసేందుకు సన్నాహాలు**

**ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి**

**కోల్పోబోతున్న 10 వేల మంది**

**ఏడాదికి రూ.1000 కోట్ల స్టేట్**

**తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి**

**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**దేశంలో 12 ప్రధాన పోర్టులుంటే, వాటిలో టాప్ లో ఉన్న చెన్నై, విశాఖ, ముంబై పోర్టులతో పోటీపడుతోంది ఈ టెర్మినల్ .ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ టెర్మినల్ జనవరి నెలాఖరుతో మూతపడిపోతుండటం దురదృష్టకరం.కృష్ణపట్నం పోర్టు కంపెనీ నుంచి అదానీ చేతుల్లోకి పోర్టు వచ్చిన తర్వాత ఇలాంటి పరిస్థితులు నెలకొనడం బాధాకరం.ఈ పోర్టు నుంచి కొలంబో, అమెరికా, షాంగై, సింగపూర్ లకు ఎగుమతులు జరుగుతుండగా, చైనా, మలేషియా, యూఏఈ, దుబాయ్, థాయ్ లాండ్ నుంచి దిగుమతులు జరుగుతున్నాయి. ప్రధానంగా బియ్యం, పొగాకు, గుంటూరు మిర్చి, పత్తి, క్వార్ట్జ్, రొయ్యల తదితర ఉత్పత్తుల ఎగుమతి జరుగుతోంది. శ్రీసిటీలోని మోటారు పరిశ్రమలకు సంబంధించిన పరికరాలతో పాటు పేపర్ రోల్స్, వైట్ సిమెంట్, సోలార్ ప్యానెల్స్, ఫర్నీచర్, ఎల్ఈడీ లైట్లు, ఫర్నీచర్, ముడి పామాయిల్, కెమికల్స్ దిగుమతి అవుతున్నాయి.2014-19 మధ్యకాలంలో ఏడాదికి 6 లక్షల కంటైనర్లు ఎగుమతులు, దిగుమతులు జరగ్గా, టర్నోవర్ రూ.9 లక్షల కోట్లు జరిగింది.స్టేట్ ట్యాక్స్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి రూ.1000 కోట్లు వరకు ఆదాయం లభించింది.వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2019-21 మధ్య కాలంలో కంటైనర్ల ఎగుమతులు, దిగుమతులు 4 లక్షల కంటైనర్లకు పడిపోయింది. టర్నోవర్ రూ.5 లక్షల కోట్లకు తగ్గింది. స్టేట్ ట్యాక్స్ రూపంలో రాష్ట్రానికి రావల్సిన పన్నులు ఏడాదికి రూ.500 కోట్లకు పడిపోయాయి .2021-24 మధ్యకాలంలో అయితే పరిస్థితి మరీ దిగజారిపోయింది.ఏడాదికి కేవలం లక్ష కంటైనర్లు మాత్రమే ఎగుమతులు, దిగుమతులు జరగ్గా, టర్నోవర్ రూ.1.50 లక్షల కోట్లకు తగ్గిపోయింది.రాష్ట్రానికి రావల్సిన పన్నులు రూ.150 కోట్లకు పరిమతమయ్యాయి.కృష్ణపట్నం పోర్టు ద్వారా జరగాల్సిన ఎగుమతులు, దిగుమతులను తమిళనాడులోని అదానీకి చెందిన కాటుపల్లి, ఎన్నూరు పోర్టులకు మార్చేశారు .కంటైనర్ కార్గోను తమిళనాడుకు షిఫ్ట్ చేసి బొగ్గు, బూడిద తదితర కాలుష్యబరిత డర్టీ కార్గోకు మాత్రమే కృష్ణపట్నం పోర్టును పరిమితం చేస్తున్నారు సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వ అనుమతులతో ఇలాంటి పరిస్థితి నెలకొనడం అన్యాయం 1996లో చంద్రబాబు నాయుడు సీఎంగా, నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మొదట కృష్ణపట్నం పోర్టుకు బీజం పడింది.

## రా కదలిరా కార్యక్రమం' అట్టర్ ఫ్లాప్

**.. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**వెంకటగిరిలో చంద్రబాబు నాయుడు తలపెట్టిన 'రా.. కదలి రా' ప్రోగ్రాం అట్టర్ ఫ్లాఫ్ అని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రా.. కదలిరా అంటే ఎవరూ రావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంపై బురద చల్లేందుకు.. కూలి డబ్బులిచ్చి మరీ జనాలను తరలించారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ఏం చేశాడో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. చప్పట్లు కాదు.. చంద్రబాబును చెప్పులతో కొట్టాలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకి దమ్ము, దైర్యం, నీతి నిజాయితీ ఉంటే తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలన్నారు. రాజకీయాల్లో తన అవినీతి మీద సీబీఐ విచారణ కోరే దమ్ము చంద్రబాబుకి ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. అంగన్వాడి కార్యకర్తల ఆందోళన పై ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందని పేర్కొన్నారు.